# అందలం

సుజనశ్రీ

**కైలాసపతి** ఆవులించాడు బద్ధకంగా.

కుర్చీలో కూర్చుని రోడ్డు మీదకు చూసి చూసి అతడికి విసుగెత్తింది. లేచి గుమ్మంలోకి వచ్చి నిలబడ్డాడు జేబుల్లో చేతులు దోపుకుంటూ. మళ్ళీ అంతలోనే ఏదో అనుమానం వచ్చిన వాడిలా అతడు బోర్డు వంక చూశాడు.

"డాక్టర్ కైలాసపతి, ఎమ్. బి. బి. ఎస్" అన్న బోర్డు కంటికి ఆనేలా బాగా ఉంది. అయితే, ఆ బోర్డు చూసి అయినా ఎవరూ రారేమిటి అని విసుక్కున్నాడు తనలో తానే!

అతడి మనసులో రవీంద్ర మెదిలాడు. అతడు తన కన్న ఒక ఏడాది జూనియర్. అయితేనేం, కృష్ణలంకలో పేదల గుడిసెల మధ్య తన డిస్పెన్సరీని తెరిచాడు. అతడి డిస్పెన్సరీ ఎప్పుడూ కిటకిట లాడుతూంటుంది. క్రితం వారంలో అతడి దగ్గరకు ఒక దీర్ఘ రోగి వచ్చాడు. అతడికి ట్రీట్‌మెంట్ ఇచ్చే విషయంలో రవీంద్ర కబురు పెట్టాడు కైలాసపతికి సాయంగా రమ్మని.

అప్పుడు అసలు రహస్యం తెలిసింది, అతడి ప్రాక్టీసు రద్దీగా ఎందుకుంటుందో! అతడుండే ఏరియా స్లమ్ ఏరియా! రవీంద్ర ఫీజు కోసం ఒత్తిడి చేయడు. ముందు పేషెంట్‌ని ట్రీట్ చేస్తాడు. అతడికి బాగయాక ఫీజు ఇస్తే పుచ్చు కుంటాడు. ఇవ్వకపోతే అడగడు. మరీ నిరుపేదలని తెలిస్తే మందులుకూడా ఉచితంగా ఇచ్చేవాడు.

"వూరికే వైద్యం చేసి, పేద ప్రజలకు ఆ రకంగా సాయపడ్డానని తృప్తిపడతాను. వీళ్ళ బాధా నివారణ, తద్వారా వారి ముఖంలో కనుపించే సంతృప్తిని చూస్తే నా హృదయం ఆనందంతో నిండిపోతుంది. కాడిలాక్ కారుని ఎక్కిన ఆనందం కన్న భిన్నగా ఉంటుంది. మానవసేవే మాధవసేవ అన్నారు కదా పెద్దలు!" అనేవాడు రవీంద్ర కైలాసపతితో.

తన స్నేహితుణ్ణి ఆపరేషన్ కేసుల్లో సాయంగా పిలిపించినందుకు కొంత మొత్తాన్ని కైలాసపతికి ముట్ట చెప్పేవాడు రవీంద్ర. అందుకుగాను సమ యానికి తన చేతిలో సైకం లేకపోతే అప్పు చేసి అయినా తెచ్చి ఇచ్చేవాడు రవీంద్ర. కైలాసపతి అందుకు అభ్యంతరం చెప్పేవాడు. పేషెంట్ ఫీజు ఇచ్చినప్పుడే అందులో కొంత వాటా తన కివ్వమని వాదించినా, రవీంద్ర ఒప్పుకునేవాడు కాడు.

తన డిస్పెన్సరీలో ఈగలు తోలుకుంటూ కూర్చునే కన్నా తనుకూడా రవీంద్ర డిస్పెన్సరీకి వెళ్ళి కూర్చుంటే చేతినిండా బోలెడంత పని!! అందుకే కైలాసపతి ఎక్కువ కాలాన్ని రవీంద్ర డిస్పెన్సరీలోనే గడపటం ప్రారంభించాడు.

"చూడు, మిత్రమా! నీవు ఏమీ అనుకోనంటే నిన్నో విషయం అడగాలని ఉంది!" అన్నాడు రవీంద్ర ఒక రోజున.

"అది ఎలాంటి విషయమైనా నిర్భయంగా అడిగెయ్!" కైలాసపతి చిరునవ్వుతో బదులు చెప్పాడు.

రవీంద్ర విశాల హృదయం గలవాడనీ, ఉదార స్వభావుడనీ కైలాసపతి ఎప్పుడో అర్థం చేసుకున్నాడు. అన్యాయమైన విషయాన్ని రవీంద్ర ససేమిరా తల పెట్టడని అతడి సదభిప్రాయం.

"ఇక్కడ నా డిస్పెన్సరీలో పని జాస్తిగా ఉంది. నా ఒక్కడి వల్ల అన్నీ సక్రమంగా సాగటం లేదు. నీకూ అక్కడ అట్టే ప్రాక్టీస్ లేదనుకుంటాను. అందువల్ల నీవూ నా పార్టనర్‌గా చేరితే అటు నీకు చేతినిండా పని ఉంటుంది, ఇటు నాకు పనిభారం తగ్గుతుంది. వచ్చిన రాబడిలో డిస్పెన్సరీ ఖర్చులు పోను చెరి సగం తీసుకుందాం! సరేనా?" రవీంద్ర సూటిగా కైలాసపతి కళ్ళలోకి చూస్తూ అడిగాడు.

నిజానికి కైలాసపతి మనసులోనూ తను రవీంద్రతో కలిసి ప్రాక్టీస్ చేస్తేనే బాగుంటుందనే అభిప్రాయం కదులుతూంది. ఫీజు విషయంలో కైలాసపతికూడా అట్టే పట్టుదలమీద లేడు.

రవీంద్ర, కైలాసపతి ఇద్దరూ కలిసి ప్రాక్టీసు మొదలెట్టారు.

ఒక రోజు సాయంత్రం రవీంద్ర ఎక్కడికో బయలుదేరాడు. "ఒక పేషెంట్‌ని చూడడానికి వెళుతున్నాను నీవూ నాతో రా" అన్నాడు అతడు కైలాసపతితో.

రవీంద్ర పిలుపులో ఏదో ప్రత్యేకత ఉండి ఉంటుందని కైలాసపతి అతణ్ణి అనుసరించాడు. ఇద్దరూ మురికి వాడలో సందులు గొందులు తిరిగి చిన్న ఇంటి ముందు ఆగారు. ఆ ఇల్లు చాలా పాతబడి పోయింది.

కైలాసపతి జేబుగుడ్డను ముక్కుకు అడ్డం పెట్టుకున్నాడు దుర్గంధం భరించలేక. ఆ ఇంట్లో ఒక ముసలావిడ కుక్కి మంచంలో పడుకుని ఉంది. ఆమెకు పరిచర్యలు చేస్తూ పద్ధెనిమిదేళ్ళ అమ్మాయి కనుపించింది.

రవీంద్ర ముసలామెకు ఇంజెక్షన్ ఇచ్చాడు. ఇంకేవో బిళ్ళలు ఇస్తూ, వాటి నెలా వాడాలో వివరించాడు ఆ యువతికి.

మురికివాడలో దుర్గంధ భూయిష్ఠమైన ఆ ఇంట్లో ఆ అమ్మాయి బురద లోంచి పైకి వచ్చిన కమలంలా ఉందనిపించింది కైలాసపతికి. అంత అందమైన యువతి ధనికుల ఇళ్ళలో పుట్టి ఉండా ల్సింది. బ్రహ్మదేవుడి పొరబాటు వల్ల ఈ రూపంలో జన్మ ఎత్తింది అని బ్రహ్మను తిట్టుకున్నాడు కైలాసపతి. అక్కడున్నంత సేపూ అతడి చూపులు ఆ యువతి మీదనుంచి మరలటానికి సమ్మతించ లేదు.

ఆ యువతి రవీంద్రను తన సోదరుడిగా భావిస్తున్నది. "అమ్మ కింకా దగ్గు తెర అప్పు డప్పుడు వస్తూంది, అన్నయ్యగారూ! దగ్గు తెర వచ్చినప్పుడల్లా నా గుండె ఆవిసి పోతుంటుంది."

"ఫరవాలేదు, మాధురీ! త్వరలోనే అమ్మకు నయమవుతుంది! నేనుండగా నీ కేం భయం, చెప్పు!"

రవీంద్ర ఆమెను తన మిత్రుడికి పరిచయం చేశాడు. "ఈయన నా ఫ్రెండ్! డాక్టర్ కైలాసపతి! ఈ అమ్మాయి పేరు మాధురి!"

మాధురి నమస్కారం చేసింది కైలాసపతికి. తదేకంగా తన వంకే చూస్తున్న కైలాసపతి ముఖం లోకి ఆమె చూడలేకపోయింది. చాటుగా దొంగ చూపులు చూసింది. ఆ తరవాత ఆమె కనురెప్పలు బరువుగా వాలిపోయాయి.

కైలాసపతి అతి కష్టం మీద ఆమె నుంచి తన చూపుల్ని మరల్చుకుని పేషెంట్‌ని తనూ పరీక్షించాడు. ముసలామెకు టెంపరేచర్ వస్తూంది. టి. బి. ఎటాక్ అయి, తగ్గు ముఖం పడుతున్నదని గ్రహించాడు అతడు.

తిరిగి వస్తుండగా రవీంద్ర మాధురి వృత్తాంతం చెప్పాడు. ఆమె తండ్రి లారీ డ్రైవర్. అయిదేళ్ళ క్రితం ఏక్సిడెంట్‌లో మరణించాడు. పరిహారం కింద వచ్చిన డబ్బు బాకీలకు సరిపోయింది. కొద్దిపాటి ఇన్సూరెన్సు డబ్బు, ఉండటానికి చిన్న ఇల్లు మాత్రం మిగిలివాయి. పొట్ట గడవటానికి మాధురి తల్లి మిషన్ కుట్టేది. ఆ వచ్చే డబ్బు పొట్ట గడవటానికే చాలటం లేదు. ఇంక ఇల్లు రిపేరు చేయటానికి సత్తా ఎక్కడిది?

మాధురి వృత్తాంతం విని కైలాసపతి ఆమె పట్ల సానుభూతిని వ్యక్తం చేశాడు.

మాధురి తల్లి మందు కోసం డిస్పెన్సరీకి వచ్చేది. రవీంద్ర ఉన్నా, లేకపోయినా కైలాసపతికి తల్లి పరిస్థితి వివరించి మందు తీసుకుని వెళ్ళేది. తనతో మాట్లాడేటప్పుడు మాధురి కళ్ళు వింత కాంతితో

మెరవటాన్ని గమనించాడు కైలాసపతి. తను ఆమె పట్ల ఆకర్షితుడైనట్టే, మాధురికూడా తన పట్ల ఆకర్షితురాలౌతున్నట్టు గ్రహించాడు.

ఒక రోజు కైలాసపతి ఇంటి ముందర కారు ఏక్సిడెంట్‌లో పన్నెండేళ్ళ బాలిక తీవ్రంగా గాయపడింది. కైలాసపతి ఆమెకు ఆపరేషన్ చేసి బతికించాడు. ఆ కారు యజమాని లక్ష్మణరావు అతణ్ణి చాలా మెచ్చుకున్నాడు. ఆపరేషన్ ఖర్చంతా లక్ష్మణరావే భరించాడు. కైలాసపతి హస్తవాసి మంచిదని మెచ్చుకున్నాడు. మరునాడు తన ఇంటికి డిన్నర్‌కి రావలసిందిగా ఆహ్వానించాడు.

లక్ష్మణరావు ఆహ్వానం కైలాసపతి జీవితంలో సరికొత్త మలుపుని సృష్టించింది.

ఐశ్వర్యంతో తులతూగే లక్ష్మణరావు బంగళాలోకి ప్రవేశించగానే కైలాసపతి మనసులోంచి మాధురి, మురికి పేటల్లో నివసించే పేద ప్రజలు మాయమై పోయారు. ఖరీదైన కాశ్మీర్ తివాచీ మీద కాళ్ళు పెట్టేసరికి ఆ మెత్తని స్పర్శకే అతడి హృదయం పులకరించింది.

డ్రాయింగ్ రూమ్‌లో సోఫాలో ఆసీనుడైనాడు కైలాసపతి. చుట్టూ గోడల మీద విలువైన చిత్రపటాలు వేలాడుతున్నాయి. అధునాతనమైన ఫర్నిచర్, టెలివిజన్ సెట్, టేప్ రికార్డర్లు— ప్రతి మూలా లక్ష్మీదేవి తాండవిస్తూంది.

"ఇంత ఐశ్వర్యం ఉంది కదా! ఇంకా మీరు కష్టపడాలా ఈ వయసులో?" అనడిగాడు కైలాసపతి తన ఆశ్చర్యాన్ని అణుచుకోలేక.

లక్ష్మణరావు అదోలా చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు.

డ్రాయింగ్ రూమ్ శోభకే అబ్బుర పడుతున్న కైలాసపతికి మరో ఆశ్చర్యం ఎదురయింది. లక్ష్మణరావు కుమార్తె సుమిత్ర అపర రతీదేవిలా ఉంది. ఖరీదైన చీరలో, నాజూకైన నగలతో ఆమె మెరుపుతీగలా మెరిసి పోతూంది. కైలాసపతి కళ్ళకు ఆమె అపర రతీదేవిలా కనుపించింది.

"మా అమ్మాయి సుమిత్ర!" అంటూ పరిచయం చేశాడు లక్ష్మణరావు.

అధునాతన నాగరికతలో కైలాసపతితో కరచాలనం చేసింది సుమిత్ర. మెరుపు తీగలోంచి తన శరీరంలోకి విద్యుత్తు ప్రవహించినట్టయింది కైలాసపతికి.

డిన్నర్ సమయంలో ముగ్గురూ ముచ్చటలు చెప్పుకున్నారు కులాసాగా. ప్రపంచ రాజకీయాల నుంచి పూర్వోల్ల ఫ్యాషన్ల వరకు చర్చించారు.

లక్ష్మణరావు పరిచయంతో కైలాసపతి ధనికుల ఇళ్ళకు వెళ్ళి వైద్యం చేయసాగాడు. అనుకోకుండా వద్దంటే డబ్బు వచ్చి పడుతూంది.

కైలాసపతిలో వచ్చిన మార్పుని రవీంద్ర నిరసించాడు. డాక్టర్లు లగ్జరీ కార్ల కోసం, ఎయిర్—కండిషన్డ్ భవనాల్లో పాల్లేందుకు ధనార్జనే లక్ష్యంగా పెట్టుకోరాదనీ, బాధా పీడితుల్ని విముక్తుల్ని చేయటమే వైద్యుల కర్తవ్యమనీ వక్కాణించాడు.

సునాయాసంగా డబ్బు ఆర్జించే అవకాశం వచ్చినప్పుడు దాన్ని వదులుకోవడం అవివేకం అనీ, సిరి రా మోకాలు అడ్డు పెట్టటం వంటిదనీ అన్నాడు



కైలాసపతి. పేదలకు వచ్చేనే ధనికులకూ రోగాలు వస్తాయనీ, వాటిని నయం చేయడానికి వారికీ డాక్టర్లు అవసరం కదా అని వాదించాడు కైలాసపతి.

చివరకు రవీంద్ర నుంచి విడిపోయాడు కైలాసపతి. కాలచక్రంలో మరో ఆరు నెలలు గడిచి పోయాయి. కైలాసపతి ఇప్పుడు క్షణం తీరిక లేని సంపాదనపరుడైనాడు. రవీంద్రకూ, మురికి వాడలకూ, మాధురికీ దూరమై పోయాడు.

ఐశ్వర్యవంతురాలైన సుమిత్ర తళుకు బెళుకుల్లో పేదరాలైన మాధురి నిరాడంబరత నిలవలేదు కైలాసపతి మనసులో. సుమిత్రను చూడకుండా ఒక్క క్షణం ఉండలేక పోతున్నాడు. లక్ష్మణరావు అభ్యర్థనపై అతడు తన మకాం లక్ష్మణరావు బంగళాలోకే మార్చేశాడు.

రవీంద్ర డిస్పెన్సరీలో పార్టీ ఇచ్చాడు, డిస్పెన్సరీ తెరిచి ఆయిదేళ్ళయిన సందర్భంలో. మిత్రుడికి విలువైన బహుమతి తీసుకెళ్ళాడు కైలాసపతి. అక్కడే అతడు మాధురిని చూశాడు. ఆమె ముఖంలో మునుపటి తేజస్సు మాయమయింది. కన్నుల్లో కాంతి కనుపించలేదు. అయినా ఆమె పరిస్థితి గురించి విచారించేందుకు కైలాసపతికి ఆట్టే తీరిక లేకపోయింది.

అతిథు లందరూ వెళ్ళిపోయాక రవీంద్ర కైలాసపతికి ప్రత్యేకంగా విందు ఇచ్చాడు. మాధురి కూడా మరో అతిథిగా ఉంది.

"పేదల మధ్యలో ఉంటే మానవతా విలువలు నీకు తెలిసి వస్తాయి. బాధా నివారణ జరిగాక ఆ పేదవారి ముఖంలో సంతృప్తి చూస్తే మన హృదయం ఎంతో సంబరపడుతుంది. ఎన్ని లక్షలు, ఎన్ని కోట్లు సంపాదిస్తే మాత్రం అంతటి ఆత్మ సంతృప్తి కలుగుతుంది? ధనార్జనలో పడ్డ మనిషిని ఆశా పిశాచం వేధించుకు తింటూ ఉంటుంది. పేషెంట్ ట్రీట్‌మెంట్ కన్న అత డిచ్చే ఫీజే ముఖ్యంగా తోస్తుంది ఆ వర్గంలోని డాక్టర్లకు" అన్నాడు రవీంద్ర.

కైలాసపతికి ఆవేశం వచ్చింది. "ధనికులకు డబ్బు పుష్కలంగా ఉంటుంది. తమ డబ్బుతో తమ బాధల్ని చేతో తీసేసినట్టుగా ఇట్టే తొలగించు కోవచ్చు అనే అహంతో ఉంటారు వాళ్ళు. అటువంటి వారి వద్దనుంచి ఫీజు తీసుకోవటంలో తప్పేమీ కనుపించలేదే నాకు!"

అతడి మాటలకు రవీంద్ర నొచ్చుకున్నాడు. మధ్యలో మాధురి కలగ జేసుకుంది. ఇద్దరికీ సర్ది చెప్పింది.

"మీరు మరోలా భావించకండి, కైలాసపతి గారూ! రవీంద్రకు మీరంటే ఎంతో ఆత్మీయత ఉంది. మీ సాహచర్యం అతడికి ఆనందాన్ని కలుగ జేసింది. తీరా మీరు అకస్మాత్తుగా అభిప్రాయాన్ని మార్చుకుని, అతని నుండి వేరుపడటం ఆయనకు బాధగా ఉంది. నిజానికి ఈ ప్రపంచంలో మీ ఉన్నతిని కాంక్షించే వ్యక్తుల్లో రవీంద్రగారే ఫస్టు! అవునా, రవీంద్రగారూ?"

రవీంద్ర తలూపాడు. అతడి కంఠం దుఃఖంతో పూడిపోయి మాట పెగల్లేదు అతడికి.

తర్వాత కొద్దిసేపటికి మళ్ళీ రవీంద్ర తేరుకున్నాడు.

"మాధురి వివాహం గురించి మాట్లాడుదామని పిలిచాను నిన్ను ప్రత్యేకించి. ఆమె నిన్ను ప్రేమిస్తున్నట్టుగా చెప్పింది. నీకూ ఆమెపై ప్రేమ ఉన్నదనే అనుకుంటాను. మరి నీ ఉద్దేశం తెలియజేస్తే..."

సుమిత్రతో పరిచయం కాక మునుపయితే కైలాసపతి ఈ వివాహానికి ఎగిరి గంతేసేవాడు. కానీ ఇప్పు డతడి అంతస్తూ, హోదా పెరిగి పోయింది. డబ్బు పొరలు కళ్ళకు కమ్మినాయి. అందుకే అతడు మాధురిని తన ప్రక్కన ఊహించుకోలేక పోయాడు.

"ఆ విషయం ఆలోచించుకోవటానికి నాకు కొంత వ్యవధి కావాలి!" అన్నాడు నిదానంగా కైలాసపతి. ఆ విధంగా ఈ విషయాన్ని వాయిదా వేసి, తను ప్రస్తుతానికి తప్పించుకోవచ్చని అతడి ఉద్దేశం.

తర్వాత మిత్రులిద్దరూ సెలవు తీసుకుని విడిపోయారు.

డిస్పెన్సరీ నుంచి అలసి సొలసి కైలాసపతి ఇల్లు చేరాడు. సుమిత్ర ఎక్కడికో ప్రయాణ సన్నాహంలో ఉంది. పైగా కైలాసపతి రాకకోసం ఆత్రతగా వేచి చూస్తున్నది.


పెరిగే సంవత్సరాలు ఎంతో సుకుమారం ఇప్పుడు మీ పాపాయి గురించి ప్రత్యేకమైన శ్రద్ధ త్రీసికోవడం వహించడం అత్యవసరం.

పింకూ గ్రైప్ వాటర్ మీ పాపాయి జీవితానికి ఒక ఆరోగ్యవంతమైన ఆరంభం.

పింకూ
గ్రైప్ వాటర్

ఇది మీ పాపాయి గురించి శ్రద్ధ వహించేటట్లు మరేదీ చేయలేదు. నియమిత రూపంగా పింకూ గ్రైప్ వాటర్ వాడకం మీ పాపాయిని ఆరోగ్యంగా వుంచుతుంది మరియు జీర్ణసంబంధమైన అస్వస్థతలనుండి రక్షిస్తుంది.




A Product of
ajanta pharma pvt.ltd.
Worli, Bombay 400 025.

INNOVATION/AP/TEL/05-A



"డాక్టర్! మనం ఒకచోటికి డిన్నర్‌కి పోవాలి! వెంటనే డ్రెస్ మార్చుకుని రండి! ఎవరింటికో తెలుసా? రాణి మాలినీదేవిగారింటికి" అంది సుమిత్ర కళ్ళు తిప్పుతూ.

రాణి మాలినీదేవి పేరు వినే ఉన్నాడు కైలాసపతి. ఆమె భర్తృవిహీన. ఆమెను బంగారంతో తులాభారం తూయదగిన ధనం ఉంది ఆమె వద్ద. మంత్రి వర్యుల్లో ఆమె పలుకుబడి చెప్పనక్కర్లేదు. సిటీలో జరిగే వేడుకలకూ, మీటింగులకూ ఆమె అధ్యక్షత వహిస్తుంటుంది. ఎన్నో విద్యాలయాలకూ, సాంఘిక సేవా సంస్థలకూ ఆమె విరాళా లిచ్చింది.

"నాకు చాలా అలసటగా ఉంది. నేను రాలేను. నీవు ఒక్క దానివే వెళ్ళి రాలేవూ?" అన్నాడు కైలాసపతి ఉసూరుమంటూ.

"నిన్నుగూడా డిన్నర్‌కి తీసుకు వస్తున్నానని ఆమెతో ఫోన్‌లో చెప్పాను. ఇప్పుడు నీవు రాకుంటే ఆమెకు కోపం వస్తుంది. అందువల్ల ఎన్ని అనర్థాలు రాబోతాయో ఊహించలేం. మా డాడీ బిజినెస్ వ్యవస్థ చాలా భాగం ఆమె ఆధీనంలో ఉంది." సుమిత్ర శాసించినట్టుగా మాట్లాడింది.

"కానీ డాక్టర్‌గా నా అవసరం ఏమిటి ఆమెకు? ఆమెకు జబ్బేం లేదు కదా?" తీరా అడిగాక తన తెలివి తక్కువ ప్రశ్నకు తనే నాలుక కొరుక్కున్నాడు కైలాసపతి.

"కొంపదీసి ఈ విషయం ఆమెతో అనేరు గనుక. ఆమె కే జబ్బూ లేకపోయినా ఆమె పీరియాడికల్‌గా చెకప్ చేయించుకుని డాక్టర్ ఫీజు ముట్టచెప్పడం ఆమె అలవాట్లలో ఒకటి. కనుక మీరు ఇక ఏం వంకలు పెట్టకుండా తక్షణం నా వెంట రండి. ఇప్పటికే ఆలస్యం అయిపోయింది!" సుమిత్ర తొందర చేసింది.

కైలాసపతి సుమిత్ర వెంట బయలుదేరాడు. ఇంతవరకూ లక్ష్మణరావు ఐశ్వర్యానికే అసూయ పడుతున్న కైలసపతికి రాణి మాలినీదేవి భవనం చూశాక లక్ష్మణరావుదీ ఒక ఐశ్వర్యమేనా అనిపించింది. ఇంటినిండా నౌకర్లూ, భోగభాగ్యాలూ...రాణి మాలినీదేవి ఇల్లు కుబేర నిలయంగా ఉంది. కానీ మాలినీదేవి ముఖంలో విచార రేఖలు కనిపించీ కనిపించకుండా ఉన్నాయి. అంత ఐశ్వర్యవంతురాలికి గూడా ఏం బాధ లున్నాయా అని ఆశ్చర్యపడ్డాడు అతడు.

మాలినీదేవి మేడ దిగి వచ్చింది. కైలాసపతి, సుమిత్ర సోఫాల్లోంచి లేచి ఆమెకు అభివందనం చేశారు. మాలినీదేవి ఫారిన్ నైలెక్స్ చీర ధరించింది. మెడలో డైమండ్ నెక్లెస్, చేతులకు రవ్వల గాజులు దీపాల వెలుతురులో మిరుమిట్లు గొలుపుతున్నాయి.

ఆమె తన ఆరోగ్యం బాగుండ లేదని, అన్నం సరిగా అరగడం లేదని ఇట్లాంటివే మరి కొన్ని బాధల్ని ఏకరువు పెట్టింది. కైలాసపతి ఆమెను నిదానంగా అరగంటసేపు పరీక్షించి, ఏవో ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చాడు. మాలినీదేవి వెయ్యి రూపాయలకు చెక్కు రాసి ఇచ్చింది, కన్సల్టేషన్ కింద.

తర్వాత మాలినీదేవి వారిద్దరినీ వెంటబెట్టుకుని కారులో బయలుదేరింది. మెయిన్ రోడ్‌లో ఉన్న అతి పెద్ద గుడ్డల షాపులోకి వెళ్ళారు. మాలినీదేవి తనకూ, సుమిత్రకూ, కైలాసపతికీ గూడా ఖరీదైన గుడ్డలు కొన్నది.

ఆమె ఇంట్లోనే ఆ రాత్రి విందు జరిగింది. సుమిత్ర, కైలాసపతి ఇద్దరే అతిథులు. తన జీవితంలో తిని ఎరుగని రుచికరమైన రాజ భోజనాన్ని చవిచూశాడు. మళ్ళీ ఆదివారం నాడు వచ్చి మెడికల్ చెకప్ చేయుమని కోరింది మాలినీదేవి.

కాలచక్రంలో మరి కొన్ని రోజులు గడిచాయి.

ఒక రోజు రాత్రి కైలాసపతి గాఢ నిద్రలో ఉండగా నౌకరు వచ్చి అతణ్ణి నిద్రలేపాడు. "అయ్యగారు మాట్లాడడం లేదు. మీరు త్వరగా రండి!" అన్నాడు ఆత్రతతో.

కైలాసపతి గబగబ లేచి వెళ్ళాడు. లక్ష్మణరావు బెడ్ మీద పడుకుని ఉన్నాడు. అతడి పెదవులు కదులుతున్నాయి. నోట మాట రావటంలేదు. కళ్ళ వెంట నీరు కారుతున్నాయి.

అతడి గుండెను పరీక్షించాడు కైలాసపతి. చాలా బలహీనంగా కొట్టుకుంటోంది గుండె. ఇక ఆట్టే ఎక్కువ క్షణాలు బతకడని తెలుసుకున్నాడు కైలాసపతి.

లక్ష్మణరావు చేత్తో సౌంజ్ఞ చేశాడు కాగితం, కలం కోసం. తన మనస్సులో ఉన్నదాన్ని కాగితం మీద రాశాడు.

"కైలాస్! నాకు అంతిమ క్షణాలు సమీపించాయి. నా కడసారి కోర్కెను తీర్చగలవా నీవు?"

"ఒక క్షణం ఆగండి! మీకు ఇంజక్షన్ చేస్తాను. మీకు కొంత ఉపశమనం కలగవచ్చు" అన్నాడు కైలాసపతి.

"ఇప్పు డవేం పనిచేయవు. వృథా శ్రమ. నా కుమార్తెను నీ చేతుల్లో పెడుతున్నాను. ఆమెను నీవు వివాహమాడాలి! ఇదే నా కడసారి కోరిక!" లక్ష్మణరావు కాగితం మీద వ్రాశాడు.

అలాగే అని, అవసాన దశలో ఉన్న లక్ష్మణరావుకి చేతిలో చెయ్యేసి వాగ్దానం చేశాడు కైలాసపతి వెనకా ముందూ ఆలోచించకుండా!

లక్ష్మణరావు సంతృప్తిగా కన్ను మూశాడు. అతడి అంత్యక్రియలు ఘనంగా జరిగినాయి కైలాసపతి చేతిమీదుగానే!

కైలాసపతి ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు. సుమిత్ర షాపింగ్‌కి వెళ్ళింది. లక్ష్మణరావు ఇంట్లో పనిచేసే ముసలి పనిమనిషి రామమ్మ అతడి దగ్గరకు వచ్చింది.

"నాయనా! నీకో రహస్యం చెబుతున్నాను. లక్ష్మణరావు బతికినన్నాళ్ళూ వైభవంగానే జీవించాడు. కానీ అతడు పాపర్‌గా మరణించాడు. అతడి ఆస్తికి మించిన అప్పులున్నాయి. అందుకే అతడు సుమిత్ర భవిష్యత్తు గురించే అంతగా బాధపడ్డాడు అంది.

"ఏమిటీ? నీవు చెప్పేది నిజమేనా? నన్ను నమ్మ మంటావా?" కైలాసపతి కళ్ళు పెద్దవి చేసి చూశాడు.

"నేను చెప్పేది అక్షరాలా నిజం,బాబూ! లక్ష్మణరావు సంపాదించిన దంతా సుమిత్ర భోగాల క్రింద మంచినీళ్ళలా ఖర్చుచేసేది. ఒక్కగానొక్క కుమార్తె. ఆమెను అతివిపరీతిమైన గారాబంతో ఏమీ అనలేక పోయేవాడు తండ్రి. దానితో ఆమె అదుపూ, ఆజ్ఞా లేకుండా పెరిగింది. ఆమెను పెళ్ళాడితే నీవు సుఖశాంతులు కొరవడిన జీవితాన్నే చవిచూస్తావ్!"

"కానీ మరణశయ్య మీద ఆయనకు నేను చేతిలో చెయ్యి వేసి వాగ్దానం చేశాను గదా!"

"వాగ్దానం నెరవేర్చుకోవడానికి నీ జీవితాన్ని బలిపెట్టుకుంటావో, లేక నీ జీవితాన్ని భద్రపరుచుకోవడంకోసం నీ మాటను నీవు చంకను బెట్టుకుని వెళ్ళిపోతావో ఆలోచించుకో! నీవు ఈ ఊబిలో పూర్తిగా కూరుకుపోకముందే ఇక్కడనుంచి పారిపో! నిన్ను ఏదో భూతం వెంటబడి తరుముతున్నదా అన్నంత వేగంగా పారిపో! నీవు ఇంతకుముందు గడిపిన పేదల మధ్యకే వెళ్ళిపో! ఈ బంగారు పంజరంలో బానిసగా బతికేకన్నా, ఆ ప్రజల మధ్య మనిషిగా బ్రతుకు!"

రామమ్మ వెళ్ళిపోయింది. ఆమె మాటలే కైలాస

పతి చెవుల్లో మారుమోగుతున్నాయి. పేదదైనా ప్రకృతిలా మాధురి, ఆత్మీయతను పంచి ఇచ్చిన రవీంద్ర గుర్తుకు వచ్చారు. ఈ భోగలాలస జీవితానికి స్వస్తిచెప్పి, తిరిగి ఆ దరిద్ర నారాయణుల మధ్యకు వెళ్ళి, వారికి సేవచేస్తూ ఆత్మ సంతృప్తిని పొందడమా అన్న ఆలోచనలో పడ్డాడు కైలాసపతి.

అతడి మనసులో సుమిత్ర మెదిలింది. ఆమె సోయగానికి తను దాసోహ మవుతున్నాడు. పైగా ఈ ధనిక జీవితానికి తను అలవాటుపడిపోయాడు. ఈ భోగాల్ని వదలి తను పేదరికంలోకి వస్తే వెళ్ళలేడు. రామమ్మ హెచ్చరికను ఖాతరు చేయకుండా అక్కడే ఉండిపోయాడు కైలాసపతి. మరునటి నెలలో సుమిత్రకూ, కైలాసపతికీ వైభవంగా వివాహం జరిగిపోయింది.

లక్ష్మణరావు పోయాక సుమిత్ర దుబారా ఖర్చుకు సరిపడా సంపాదించాల్సిన బాధ్యత కైలాసపతిమీద పడింది. అందుకోసం అతడు ఎక్కువగా డిస్పెన్సరీలోనూ, పేషంట్లను విజిట్ చేయటానికి వెళ్ళిపోతున్నది. ధన సంపాదనే అతడి ధ్యేయం అయింది. అందువల్ల ఇంట్లో సుమిత్రతో గూడా ఎక్కువసేపు గడపలేకపోతున్నాడు.

లక్ష్మణరావు వదిలిపోయిన అప్పుల వివరాలు సుమిత్రకు తెలియజేసి, ఆమె ఆనందానికి భంగం కలిగించటం ఇష్టం లేకపోయింది కైలాసపతికి.

అతడు ఎంత శ్రమపడి సంపాదించినా, సుమిత్ర దుబారా ఖర్చులకు, జల్సాలకు సరిపోవటం లేదు. పోనీ సుమిత్రను దుబారా తగ్గించమని హెచ్చరిద్దామా అంటే, అదేమిటో ఆమె ఎదుట పడేసరికి కైలాసపతి సమ్మోహితుడై పోతాడు. సుమిత్రకు కావలసిన మొత్తాన్ని చెక్కురాసివ్వటం మినహా మరేం చెయ్యలేకపోయాడు.

ఒక రోజు డిస్పెన్సరీకి రవీంద్ర వచ్చాడు. అతడి కళ్ళు ఎర్రగా ఉన్నాయి. జుట్టు రేగిపోయి ఉంది. ముఖం పీక్కుపోయి ఉంది.

"నీవు మనిషివి బాగా ఓలాపడిపోయావేం? ఎక్కువసేపు డిస్పెన్సరీలో శ్రమిస్తున్నావా ఏం? అదీగాక బాగా తాగుతూన్న లక్షణాలు కనిపిస్తున్నాయి. ఏమిటి నిన్నింతగా వేధిస్తున్న సమస్య? ఐశ్వర్యంలో మునిగి తేలుతున్న నీకు విచారం ఎందుకో?" అనడిగాడు రవీంద్ర.

కైలాసపతి చిరునవ్వు నవ్వాడు. "దానికేంలే గానీ, విశేషా లేమిటి? మాధురి ఎలా ఉంది?" అని అడిగాడు.

"ఆమె గురించే నేను రావాల్సి వచ్చింది నీ దగ్గరకు. ఆమె మంచంలో ఉంది. ఆమె తల్లి చనిపోయింది. ఆమెను చూడటానికి నీవు ఒకసారి రావాలి!"

"అలాగే! అయితే సాయంకాలం తప్పకుండా వస్తాను—సరా!"

ఇద్దరూ కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. రవీంద్ర వెళ్ళిపోయాడు.

మరో గంట గడవక ముందే సుమిత్ర సుడిగాలిలా వచ్చింది. "రాణి మాలినీదేవి కారు పంపింది. ఉన్నపళాన రమ్మని ఉత్తరువు!" అంది కైలాసపతితో.

ఇక ఆ రాత్రంతా మాలినీదేవి ఆతిథ్యం పొందాలి కాబోలురా భగవంతుడా అనుకున్నాడు కైలాసపతి. విధి లేక, కాదనలేక సుమిత్ర వెంట పెంపుడు కుక్కలా వెళ్ళాడు అతడు.

రాణి మాలినీదేవి ఇంట్లో పెద్ద ఎత్తున విందు జరుగుతూంది. బ్రాందీ, విస్కీ మంచినీళ్ళలా తాగేస్తున్నారు ఆడా మగా జనం. రికార్డు ప్లేయరు లోంచి వస్తున్న సంగీతానికి అనుగుణంగా జంటలు జంటలుగా యువతీ యువకులూ, ముసలీ ముతకా బాల్‌రూమ్ డాన్స్ చేస్తున్నారు ఫ్లోర్‌లో.

అందరిలో సుమిత్ర రంభలా వెలిగి పోతూంది. ఆమె కోసం యువకులు మూగుతున్నారు. ఆమెతో డాన్స్ చేయటానికి పోటీ పడుతున్నారు. భారత నారి సభ్యత, సంస్కారం మరిచి, విదేశీ నాగరికత మోజులో కాబోయే భర్త కళ్ళ ముందే సుమిత్ర ఇతర యువకులతో విచ్చలవిడిగా సంచరించటం చూసి కైలాసపతి దేహం కోపంతో భగభగ లాడింది. అయినా తన అభ్యంతరాన్ని తెలియ జేస్తే తన నో అడవి మనిషి కింద జమకడతారని పూరుకున్నాడు కైలాసపతి.

ఏది ఏమైనా మరునాడు సుమిత్రను గట్టిగా మందలించా లనుకున్నాడు కైలాసపతి.

డిస్పెన్సరీ నుంచి త్వరగా ఇంటికి తిరిగి వచ్చాడు మరునాడు కైలాసపతి. సుమిత్రను తన హద్దుల్లో ఉండవలసిందిగా మందలించాలని!

సుమిత్ర బెడ్ రూమ్‌లోంచి వికవికలు, పకపకలు వినవస్తున్నాయి. ఆశ్చర్యంతో హాల్లోనే ఆగిపోయాడు కైలాసపతి.

నౌకరు రామమ్మ ఎదురు పడింది. "ఇప్పటికి నిజాన్ని గ్రహించావా, నాయనా? ఎన్నాళ్ళనుంచో సుమిత్ర విచ్చలవిడి ప్రణయం కొనసాగుతూంది!" అని హేళన చేసింది.

కైలాసపతి బుర్ర గిర్రున తిరిగి పోయింది. విసురుగా సుమిత్ర గదిలోకి వెళ్ళాడు. అతణ్ణి చూసి అదోలా నవ్వాడు సుమిత్ర బాయ్ ఫ్రెండ్!

"ఎవరు, డార్లింగ్, ఈయన?" అని అడిగాడు సుమిత్రను.

"నన్ను కట్టుకున్న భర్త."

"ఐ సీ! నీ హస్బెండ్ అన్న మాట?" అంటూ ఫక్కున నవ్వాడు బాయ్‌ఫ్రెండ్.

కైలాసపతి కోపంతో ఊగిపోయాడు. బాయ్ ఫ్రెండ్ భయపడి అక్కణ్ణుంచి జారుకోబోయాడు. కానీ సుమిత్ర అతణ్ణి వారించింది.

"నీ కేం భయం లేదు—కూర్చో, డార్లింగ్!" అంది పైగా భర్త వంక అదోలా చూస్తూ.

"సుమిత్రా! ఏమిటీ దారుణం?" అరిచాడు కైలాసపతి.

"ఇందులో తప్పేముంది? నీ వెప్పుడూ డిస్పెన్సరీని అంటి పెట్టుకుని కూర్చుంటే, నా కోరికల్ని తీర్చే దెవరు? అందుకే నా సుఖాన్ని నేను వెదుక్కుంటున్నాను."

సుమిత్ర, ఆమె బాయ్‌ఫ్రెండ్ మరోసారి విరగబడి నవ్వారు.

కైలాసపతికి అంత అవమానం జరిగాక ఇక అక్కడ ఉండ బుద్ధి కాలేదు. తను చీమలా కష్టించి నిరంతరం శ్రమించి సంపాదించిన దంతా సుమిత్ర మంచినీళ్ళ ప్రాయంగా తన విలాసాలకు తగలేస్తున్నది. పైగా తననే ఎదిరించి, విచ్చలవిడిగా తిరుగుతూంది.

అతడికి తన మిత్రుడు రవీంద్ర గుర్తుకు వచ్చాడు. కారేసుకుని బయలు దేరాడు అతడి కోసం. రవీంద్ర డిస్పెన్సరీ ముందు జనం ఉన్నారు. ఆత్రతగా జనాన్ని చీల్చుకుని లోపలకు వెళ్ళాడు కైలాసపతి.

మాధురి శవం కనుపించింది ఎదురుగా. ఆమెకు అంత్యక్రియల కేర్పాట్లు చేస్తున్నారు.

"సమయం మించి పోయింది, కైలాస్! ఆమె అంతిమ శ్వాస విడిచేటప్పుడుకూడా నీ కోసమే కలవరించింది!" రవీంద్ర విచారంగా చెప్పాడు.

ఆమె మరణానికి తనొక్కడే కారకుడనని కైలాసపతి బాధ పడ్డాడు. తనను ప్రేమించిన మాధురిని చేజేతులా విధికి బలి చేశాడు. తను ప్రేమించి, పెళ్ళాడిన సుమిత్ర తనకు తీరని ద్రోహం చేసింది.

"చేతి కందిన అమృత భాండాన్ని కాదని, పైకి అందంగా కనిపించే కాలకూట విషాన్ని చవిమాడడం కోసం తను అర్రులు చాచాడు. తనకు ఆమాత్రం శాస్తి జరగాల్సిందే" అనుకున్నాడు కసిగా కైలాసపతి.

అమృతమూర్తి అయిన మిత్రుడు రవీంద్ర మాటలుకూడా పెడచెవిని పెట్టిన దానికి తనకు బాగా శిక్ష పడింది.

బీచ్‌లో సముద్రపు ఒడ్డున అతడు నడుస్తున్నాడు. అదే పనిగా ముందుకు సాగిపోతున్నాడు. అతడి కాళ్ళు నీళ్ళల్లోకి అడుగు పెట్టినాయి. అయినా అతడు వెను కంజ వేయలేదు. తనలోని బడబాగ్నిని ఈ సముద్రుడొక్కడే తన గర్భంలో దాచగలడు. అక్కడే తనకు శాశ్వత విముక్తి లభించగలదు. ఇదే ఆలోచనతో అతడు సముద్ర గర్భంలోకి పయనించాడు. ✱

## భయం

పూర్వ మేనాడో బాగ్దాద్ పట్టణానికి పరుగెత్తి వెళ్తున్న ఒక సూఫీ వేదాంతికి దారిలో నల్లని గుర్రం మీద వెళ్తున్న మహామారి కనిపించింది.

"ఎక్కడికో ప్రయాణం? మ వ్వెవ్వూరు కెళితే అక్కడి వాళ్ళు నీ చూపుకే దగ్ధమై పోతారు" అన్నాడు.

"డమాస్కస్ పట్టణంలో పదివేల మందికి చావుమూడింది. ఆ పని పూర్తిచేసి రావడానికి అక్కడికి వెళ్తున్నాను" అని సమాధానం చెప్పింది మహామారి.

మరి కొన్నాళ్ళకు డమాస్కస్ పట్టణంలో మహామారి వ్యాధివల్ల ముప్పైవేల మంది మరణించా రని ఆ సూఫీకి తెలిసింది. మహామారి సూఫీకి మళ్ళీ దోవలో తారసిల్లినప్పుడు "పదివేల మందిని పొట్టన పెట్టుకొనటానికి పోతున్నావని చెప్పినట్లు గుర్తు. మరి డమాస్కస్‌లో ముప్పైవేల మంది పోయినట్లుంది" అన్నాడు.

"యోగి మహారాజ్! నే చంపింది పదివేల మందినే నండి. మిగతా ఇరవై వేలమందీ వ్యాధి భయంతో చచ్చారు" అన్నది మహామారి.

- ప్రవీత్